PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha

epaper.vaartha.com    WWW.VAARTHA.COM

17-8-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 198, పేజీలు : 10+4 వెల : 6.50

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



గీతాలాపన సందర్భంగా ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం కెసిఆర్

# మార్మోగిన జనగణమన

## రాష్ట్రమంతా గళమెత్తిన జనం

### అబిడ్స్ ఆలాపనలో పాల్గొన్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు16:** స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా సిఎం కెసిఆర్ పిలుపు మేరకు యావత్ తెలంగాణ జాతీయ గీతం' జనగణమన'తో మారుమోగింది. తెలంగాణ అంతటా మంగళవారం ఉదయం సరిగ్గా 11-30 గంటలకు నిమిషం పాటు రాష్ట్రంలోని అన్ని ≫2



మంగళవారం జాతీయ గీతాలాపన సందర్భంగా హైదరాబాద్ అబిడ్స్‌లో పెద్దఎత్తున నిర్వహించిన జెండా ర్యాలీ

## హైకోర్టుకు ఆరుగురు కొత్త జడ్జిలు



### న్యాయమూర్తులుగా ప్రమాణం చేసిన జస్టిస్ వేణుగోపాల్, నగేష్, కార్తిక్, శరత్, శ్రీనివాసరావు, రాజేశ్వర్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు16:** హైకోర్టులో ఆరుగురు నూతన న్యాయమూర్తులు మంగళవారంనాడు ప్రమాణ స్వీకారం చేశారు. కొత్త జడ్జీలతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజే) జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ప్రమాణ స్వీకారం చేయించారు. న్యాయమూర్తులుగా జస్టిస్ ఏనుగుల వెంకట వేణుగోపాల్, జస్టిస్ నగేశ్ భీమాపాక, జస్టిస్ పుల్లా కార్తీక్,జస్టిస్ కాజ శరత్,జస్టిస్ జగ్గన్నగారి శ్రీనివాసరావు, జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు. కాగా న్యాయవాదుల కోటాలో ఆరుగురు న్యాయమూర్తులు నియామకమైన విషయం తెలిసిందే. ఇప్పటి దాకా హైకోర్టులో 28 మంది జడ్జీలు ఉండగా కొత్త న్యాయమూర్తులతో మొత్తం సంఖ్య 34కు చేరింది. రాష్ట్రం ఆవిర్భావం అయన తర్వాత హైకోర్టు ఏర్పాటైనప్పుడు జడ్జీల సంఖ్య 24 ఉండగా, ఆ సంఖ్యను 42కు పెంచుతూ ఇటీవల కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా ఆరుగురు ప్రమాణ స్వీకారం చేయగా మరో 8 జడ్డి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పదవీ బాధ్యతలు చేపట్టిన నూతన న్యాయమూర్తులకు సీజే జస్టిస్ ఉజ్జల్ భుయాన్ అభినందనలు తెలిపారు.

**జస్టిస్ ఏనుగుల వెంకట వేణుగోపాల్:** కరీంనగర్ మంకమ్మతోటలో 1967 ఆగస్టు 16న జన్మించారు. తండ్రి ఇవి రాజేశ్వర్‌రావు(హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ మాజీ డిప్యూటీ డైరెక్టర్) తల్లి బాలకుమారి(ఉమ్మడి ఏపీలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు) కరీంనగర్ ఆర్ట్స్ కాలేజీలో డిగ్రీ పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో 1992లో న్యాయశాస్త్రంలో పట్టా పొంది అదే ఏడాది బార్ కౌన్సిల్‌లో నమోదయ్యారు. కొంతకాలం కరీంనగర్‌లో ప్రాక్టీస్ చేశారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దివంగత రామ్‌జెత్మలానీ వద్ద జూనియర్‌గా పనిచేశారు. రైల్వే స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలు అందించారు. 2021లో సీనియర్ న్యాయవాదిగా గుర్తింపు పొందారు.

**జస్టిస్ నగేశ్ భీమపాక:** భద్రాచలంలో మాజీఎమ్మెల్యే,స్వాతంత్ర్య సమరయోధుడు భూపతిరావు, శాంతమ్మలకు 1969 మార్చి 8న జన్మించారు. అక్కడే ప్రాథమిక,ఉన్నత ≫7

## ప్రధాని నరేంద్ర మోడీయే

# తెలంగాణకు శత్రువు



సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్



మంగళవారం వికారాబాద్‌లో జరిగిన బహిరంగ సభకు హాజరైన అశేష ప్రజానీకం

### దేశం కన్నా మోడీకి వేషం ముఖ్యం

### సింగరేణి బొగ్గు ఉన్నా సింగపూర్ పైనే మక్కువా?

### వికారాబాద్ జిల్లాకు కృష్ణా జలాలు పక్కా తెస్తా

### బహిరంగసభలో ముఖ్యమంత్రి కెసిఆర్

### వికారాబాద్‌లో కలెక్టరేట్ భవనం, టిఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభించి మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేసిన సిఎం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16, ప్రభాతవార్త:** ప్రధాని మోడీ తెలంగాణకు శత్రువని, ఆయనకు దేశం కన్నా వేషమే ముఖ్యమని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తీవ్రస్థాయిలో ఆరోపించారు. మంగళవారం వికారాబాద్‌లో సమీకృత కలెక్టరేట్ భవనం, టీఆర్‌ఎస్ పార్టీ ఆఫీసులు ప్రారంభించిన సీఎం ప్రభుత్వ మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ పంద్రాగస్టు నాడు పీఎం వేషధారణ బాగున్నా ఒక్క మంచిమాట చెప్పలేకపోయారని ఎద్దేవా చేశారు. ప్రజల సంక్షేమం కోసం ఒక్క హామీ ఇవ్వలేదన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి దిగజారిపోయినా రాజకీయాలు తప్ప అభివృద్ధిపై ధ్యాస లేదని మండిపడ్డారు. గతంలో మోడీ ఇచ్చిన వాగ్ధానాలు ఏమైనాయని సీఎం ప్రశ్నించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆయన గుర్తు చేశారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ఉచిత విద్యుత్, వ్యవసాయానికి పంట పెట్టుబడి సహాయం, ≫2



## నేటి నుండి పాల ధర పెంపు

### లీటరుకు రూ.2 అదనం

**హైదరాబాద్, అగస్టు 15, ప్రభాతవార్త:** పాల ధరలను పెంచుతూ అమూల్, మదర్ డెయిరీలు నిర్ణయించాయి. లీటరు ప్యాకెట్‌పై ప్రస్తుతం ఉన్న ధరకు అదనంగా మరో 2 రూపాయలను పెంచుతున్నట్లు ప్రకటించాయి. ఈ పెంచిన ≫2

# భట్టి పర్యటన ఉద్రిక్తం



సిఎల్‌పి నేతల కాన్వాయ్‌ని అడ్డుకుంటున్న పోలీసులు

### భద్రాద్రిలో సిఎల్‌పి కాన్వాయ్‌ని అడ్డుకున్న పోలీసులు

### 2 గంటల పాటు కాన్వాయ్ నిలిపివేత

### వెనుదిరగాలన్న పోలీసుల వినతిని తిరస్కరించిన నేతలు

### ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతునొక్కుతోంది: భట్టి

**భద్రాచలం, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ (సీఎల్పీ) బృందం పర్యటన భద్రాచలంలో ఉద్రిక్తత వాతావరణాన్ని తలపించింది. పర్యటనను పోలీసులు అడ్డుకోవడంతో దీంతో సీఎల్పీ నేత, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు, పోలీసులపై ధ్వజమెత్తారు. ముందుగా మంగళవారం ఉదయం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని సీఎల్పీ నేత భట్టివిక్రమార్క, సీఎల్పీ నాయకులు శ్రీధర్, జీవన్‌రెడ్డి, బలరాం నాయక్, ములుగు ఎమ్మెల్యే సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. భద్రాచలం పట్టణంలోని ముంపు ప్రాంతమైన సుభాష్‌నగర్‌కాలనీ, పలుకాలనీలను సందర్శించారు. ప్రజల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం భద్రాచలం నియోజకవర్గం దుమ్ముగూడెం మండలంలోని గోదావరి వరదల వల్ల నష్టపోయిన గ్రామాలను, దుమ్ముగూడెం గోదావరి వద్ద నిర్మిస్తున్న సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణ పనులను సందర్శించేందుకు సీఎల్పీ బృందం బయలు దేరింది దీంతో సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు సీతక్క, శ్రీధర్‌బాబు, పొదెం వీరయ్య, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలు దుమ్ముగూడెం మండలానికి భద్రాచలం నుండి బయలుదేరారు. భద్రాచలం శివారులో పోలీసులు సీఎల్పీ బృందాన్ని అడ్డుకుని గోదావరి వరదలు ఉధృతంగా ఉన్నాయని,దుమ్ముగూడెం మండలంనక్సల్స్ ప్రభావిత ప్రాంతమని ≫7



# అమరుల స్ఫూర్తితో పోరాటాలు

### అన్నివర్గాల ప్రజలను మోసం చేస్తున్న సిఎం కెసిఆర్

### పేదోళ్ల రాజ్యం రావాలి: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**పాలకుర్తి, ఆగస్టు16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధనకోసం అమరులైన అమరుల ఆశయసాధనకోసం పోరాటం సాగించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపునిచ్చారు. ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా మంగళవారం మండలంలోని విస్నూరు, పాలకుర్తి, తొర్రూరు, శాతాపురం మీదుగా యాత్ర కొనసాగింది. ఈసందర్భంగా పాలకుర్తిలోని చౌరస్తాలో జరిగిన యాత్ర సభా వేదికలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతోనే తెలంగాణ పల్లెల్లో అభివృద్ధి జరుగుతున్నాయని ఆయన అన్నారు. పల్లెప్రగతి, వైకుంఠధామాలు, రోడ్ల నిర్మానాలు అన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సాగుతున్నాయని ఆయన అన్నారు. రైతుల ధాన్యం కేంద్రం కొనుగోలు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. అమరుల త్యాగాలు చేసి తెలంగాణ సాధిస్తే కుటుంబ పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజాసంగ్రామ యాత్రతో కేసీఆర్ పునాదులు కదులుతున్నాయని, బీజేపీ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని దాడులకు బీజేపీ ఎప్పుడూ భయపడదని ఆయన అన్నారు. సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. చాకలి ఐలమ్మ, షేక్‌బందగీ, దొడ్డికొమురయ్య, ఠానునాయక్, బమ్మెర పోతన పాల్కురికిసోమనాథుడు, వాల్మీకి మహర్షిలు జన్మించిన ఈ గడ్డ పవిత్రమైనదని, ఈగడ్డపై నుంచే పోరాటం సాగించాలని ఆయన పిలుపునిచ్చారు. పాలకుర్తి ≫7



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 59.63 కోట్లు

మరణాలు-64.57 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 8,813

మరణాలు - 29

రాష్ట్రంలో కొత్తగా

**406 కేసులు**

మృతులు జీరో

2వ

# ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల తనిఖీలు

### నేటి నుంచి మొదలు.. 22 లోగా పూర్తి చేయాలని ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు జేఎన్‌టీయూ అనుబంధ గుర్తింపు ప్రక్రియకు సంబంధించిన కాలేజీల తనిఖీలను నేటి(బుధవారం) నుంచి ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ(ఎఫ్ఎఫ్‌సీ) తనిఖీలను ఈ నెల 18 నుంచి ప్రారంభించనున్నట్టు జేఎన్‌టీయూ తన పరిధిలోని అఫ్లియేటెడ్ కాలేజీలకు ఇప్పటికే లేఖలు రాసింది. కాలేజీల తనిఖీలకు ఎఫ్ఎఫ్‌సీ వచ్చినప్పుడు ఆయా కాలేజీలు తగిన సర్టిఫికెట్లతో సిద్ధంగా ఉండాలని సూచించింది. ఏ కాలేజీకి ఎప్పుడు వస్తుందనేది ఆయా కాలేజీలకు తెలియజేస్తుందని తెలిపింది. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు అనుమతి ఇవ్వలేదు. కానీ ఎంసెట్-2022 ఇంజనీరింగ్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను జారీ చేశారు. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు జేఎన్‌టీయూ అనుమతి ఇచ్చిన తరువాత ఎంసెట్ కౌన్సెలింగ్‌ను నిర్వహిస్తే విద్యార్థులకు ఇబ్బంది ఉండదు. కానీ రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు అనుమతి ఇవ్వలేదు అయినప్పటికీ ఈ నెల 21 నుంచి ఎంసెట్ ఇంజనీరింగ్ విభాగం కౌన్సెలింగ్‌ను కొనసాగించడానికి షెడ్యూల్‌ను జారీ చేశారు. 23 నుంచి వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. ఈ నేపథ్యంలో జేఎన్‌టీయూ రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ ≫7

# కృష్ణయ్యకు కన్నీటి వీడ్కోలు



కృష్ణయ్య అంతిమయాత్రలో పాడె మోస్తున్న మాజీ మంత్రి తుమ్మల

### అంతిమ యాత్రకు భారీగా తరలివచ్చిన అభిమానులు

### జనసంద్రమైన తెల్దారుపల్లి

### పాడెమోసిన మాజీ మంత్రి తుమ్మల

### పోలీసుల అదుపులో హత్య కేసు నిందితులు?

### హత్యకు భారీ డీల్ కుదిరినట్టు ఆరోపణలు

**ఖమ్మం రూరల్ ప్రభాతవార్త :** సోమవారం హత్యకు గురైన టీఆర్ఎస్ నేత తమ్మినేని కృష్ణయ్య అంత్యక్రియలు మంగళవారం ఆయన స్వగ్రామమైన తెల్దారుపల్లి గ్రామంలో ముగిశాయి. కడచూపు కోసం భారీగా అభిమానులు తరలిరావడంతో తెల్దారుపల్లి గ్రామం జనసంద్రాన్ని తలపించింది. మాజీమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తన ప్రదాన అనుచరుడైన కృష్ణయ్య పాడె మోస్తూ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంత్యక్రియలు సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ కమిషనర్ విష్ణుయస్ వారియర్ పర్యవేక్షణలో భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. అదలా ≫7

